క్లుప్తంగా

తాగునీటి శుద్ధీకరణ ప్లాంట్ ప్రారంభం



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ముంబోజిపేట తండాలో గురువారం శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి తాగునీటి శుద్ధీకరణ ప్లాంటు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 150కి పైగా గ్రామాల్లో తాగునీటి శుద్ధీకరణ ప్లాంట్లు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు తాగించాలనే ఉద్దేశంతో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బల్‌రాంనాయక్, అన్నాస్‌రావు, దేవిసింగ్, సోమ్లా, రాజ్‌దాస్, బాల్‌రెడ్డి, తిమ్మరెడ్డి విఠల్, సత్యనారాయణరెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పదివేల మొక్కలకు తగ్గకుండా పెంచాలి



కామారెడ్డి రూరల్ : మండలంలోని ప్రతి గ్రామంలోని నర్సరీల్లో 10 వేల మొక్కలకు తగ్గకుండా నాటాలని ఎంపీడీవో నాగవర్ధన్ సూచించారు. గురువారం మండలంలోని గర్గుల్, శాబ్దిపూర్ లెఫ్ట్‌తండా, ఇస్రోజివాడి గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, ఈనెల 20 లోగా గ్రామాల్లో 100 శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. ఉపాధి పనులను పరిశీలించారు. ఎంపీవో మలహరి, ఈసీ మదన్, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర గొప్పది



బీబీపేట: ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని, వారు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు వెళ్తున్నారని టీఎస్ఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రవీంద్రరెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరువు భత్యం చెల్లించాలి



దోమకొండ : బీడీ కార్మికులకు బీడీ యజమాన్యాలు పెరిగిన కరువు భత్యంను వెంటనే చెల్లించాలని తెలంగాణ నూతన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శివంది సత్యం అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో బీడీ కార్మికులతో కలిసి మాట్లాడారు. యజమన్యాలతో జరిపిన చర్చల్లో బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు రూ.11 అదేవిధంగా ఉద్యోగులకు రూ.339 ప్యాకర్లకు రూ.11 చొప్పున పెంచడానికి ఒప్పుకున్నాయన్నారు. రాష్ట్రంలో దాదాపు 7లక్షల మంది బీడీ కార్మికులు ఇది వర్తిస్తుందన్నారు. వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్‌కు సన్మానం



దోమకొండ : రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన తాహెర్‌బిన్ హందాన్‌ను గురువారం హైదరాబాద్‌లో జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్ సన్మానించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్, దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారం మధు, సింగిల్‌విండో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పాలక మండళ్లను నియమించాలి

కామారెడ్డి అర్బన్ : ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న బీసీ కులాల కార్పొరేషన్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు అన్నారు. గురువారం సాప శివరాములు ఒక ప్రకటన చేశారు. ఏర్పాటు చేసిన బీసీ కార్పోరేషన్లకు పాలక మండళ్లను నియమించి, నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

నాణ్యతకు తిలోదకాలు..

- సీసీ రోడ్ల నిర్మాణంలో ఇష్టారాజ్యం
- ఏడాదిలోపే పగుళ్లు
- కొలతలు వేసేది కూడా ప్రైవేట్ వ్యక్తులే..
- జిల్లాలో 15.80 కోట్ల నిధులతో సీసీ రోడ్లు



ఉప్పల్‌వాయిలో సీసీ రోడ్డు నిర్మాణంలో వినియోగిస్తున్న డస్ట్

రామారెడ్డి : గ్రామాలు పల్లెలు తండాల్లో మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం 2023–24 వార్షిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద కామారెడ్డి జిల్లాకు రూ.15.80 కోట్ల నిధులను కేటాయించింది. జిల్లాకు కేటాయించిన ఈ నిధులతో మార్చి 31 లోగా పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇదే అదునిక పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఆధార బాదరగా పనుల్లో నాణ్యతను పాటించకుండా సీసీ రోడ్లను పూర్తిచేసే పనిలో నిమగ్నమయ్యారు.

కంకర తేలుతున్నాయి..

పనులు చేయడంలో నాణ్యతను పాటించకపోవడంతో ఏడాదిలోపే వేసిన సీసీ రోడ్లకు పగుళ్లు ఏర్పడి కంకర తేలుతుంది. జిల్లాలో అంతట ఇదే పరిస్థితి ఉంది. దీనిని పర్యవేక్షించాల్సిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు కొలతలు తీసుకునే సమయంలో ప్రైవేట్ వ్యక్తుల చేత నిర్వహిస్తుండడంతో సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతి ఏడాది కోట్ల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు ఏడాదిలోపే పగుల్లో ఏర్పడి కంకర తేలడం నిత్యకృత్యమైపోయింది. రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయిలో రూ. 10 లక్షల ఉపాధిహామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంలో నిబంధనలకు విరుద్ధంగా డస్ట్ కలిపి సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్న పట్టించుకునే సంబంధిత శాఖ అధికారులు కరువయ్యారు. గడువు సమీస్తున్నప్పుడు సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయడంతో పనులపై అధికారుల పర్యవేక్షణ ఉండట్లేదని తెలుస్తోంది.

పాఠశాలలకు బెంచీల వితరణ





రాంపల్లి తండాలో స్కూల్‌కు బెంచీలు వితరణ చేసిన శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి, తాటిచెట్టు గడ్డ తండాలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని రాంపల్లి కొన తండా, బోనాల తండాల ప్రాథమిక పాఠశాలలకు గురువారం ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి బెంచీలు వితరణ చేశారు. కార్యక్రమంలో రాజ్‌దాస్, బాల్‌రెడ్డి, కిష్టయ్య, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని తాటిచెట్టు గడ్డతండా ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి గురువారం డెస్క్‌తో కూడిన బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం నియోజకవర్గంలోని పలు పాఠశాలలకు డెస్క్‌బెంచీలను అందజేస్తున్నానన్నారు. ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీటీసీ సుజాత, పాఠశాల హెచ్ఎం తేజస్విని, టీచర్లు సుమలత, మాజీసర్పంచ్‌లు బాల్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులున్నారు.

సమష్టి కృషితో విజయం సాధించాలి..





మాజీ స్పీకర్ పోచారానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న గాలి అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్‌తో..

కామారెడ్డి టౌన్ : బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గురువారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను కలిశారు. సమష్టి కృషితో జహీరాబాద్ ఎంపీ సీటు దక్కించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె. ముజీబోద్దీన్, జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, నాయకులు గైని శ్రీనివాస్ గౌడ్, నల్లవెల్లి అశోక్ తదితరులున్నారు.

మాజీ స్పీకర్‌తో ఎంపీ అభ్యర్థి భేటి

బాన్సువాడ రూరల్ : జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ తరపున టికెట్ దక్కించుకున్న గాలి అనిల్‌కుమార్ గురువారం బాన్సువాడలో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాల సమీపంలో బోర్లం గ్రామానికి చెందిన బేగరి కార్తీక్‌కు చెందిన పాపులర్ లారీ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీసీసీబీ చైర్మన్ శివకుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, పర్వంరెడ్డి, సాయిలు, రాజేశ్వర్‌గౌడ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ జెడ్పీటీసీ



కేసీఆర్‌ను కలిసిన మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్ రావు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సదాశివనగర్ మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు గురువారం మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం చురుకుగా పనిచేయాలని సూచించారన్నారు. రామారెడ్డి ఎంపీపీ నారెడ్డి దశరత్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి పోతుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తవ్వాలి



బాన్సువాడ : పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. గురువారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తదితరులతో కలిసి పాఠశాల భవన నిర్మాణ పనులు పరిశీలించారు. పనులు నత్తనడకన సాగుతుండటంపై కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంటి పన్నులు చెల్లించాలి

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యకాంత్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో తిరిగి ఇంటి పన్ను వసూలు చేసి యజమానులకు రసీదు చెల్లించామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు శ్రీను, వినేష్, సిబ్బంది పండరి పాల్గొన్నారు.



సమాచారం..

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మాధవి అధ్యక్షతన నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

నేడు బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఎన్నిక

బాన్సువాడ రూరల్ : బాన్సువాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు మోహన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్‌లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాత బాలకృష్ణ రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు..

మద్నూర్(జుక్కల్) : మండలంలో ఈనెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్లు మేనూర్ పశు వైద్యుడు బండివార్ విజయ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెండు బృందాలుగా 15రోజుల పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో టీకాలు వేస్తారన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



కామారెడ్డి అర్బన్ : రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు మున్నూరు కాపులకు ఇచ్చిన మాటకు కట్టుబడి తమతో పాటు ఇతర బీసీ కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం హర్షనీయమని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిండ్ల అంజయ్య, పెట్టుగాడి అంజయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నీలం నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఆకుల శ్రీనివాస్, సంకరి లింగం, కుంటి అంజనేయులు తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



నిజాంసాగర్(జుక్కల్): పొద్దు తిరుగుడు పంటకు మద్దతు ధర కోసం ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని యువకులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం జుక్కల్ మండల కేంద్రంలో తహసీల్దార్ హిమబిందుకు రైతులు, యువకులు వినతిపత్రం అందజేశారు. మండలంలో సుమారు 800 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటను సాగు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ప్రశాంత్ పటేల్, మారుతి, పవన్, రాజు తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

కామారెడ్డి టౌన్ : సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించవద్దన్నారు. కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు.

సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



జిల్లా కేంద్రంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



నాగిరెడ్డిపేటలో..

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని వాజిద్‌నగర్‌లో మున్నూర్ కాపు సంఘం నాయకులు గురువారం సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళా విభాగం నియోజక వర్గం మున్నూరు కాపు అధ్యక్షురాలు అనుయా లక్ష్మినారాయణ, పుల్కల్, దేవాడ, వాజిద్‌నగర్, బండారెంజల్ గ్రామాల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాట్లును స్వాగిస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పండరి, కార్యదర్శి తుపాకుల సుధాకర్ నాయకులు విఠల్, కృష్ణ, బలరాం, కేశన్న తదితరులు ఉన్నారు.

కామారెడ్డి టౌన్ : ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, సలహాదారు షబ్బీర్‌అలీ చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, ఆర్యవైశ్య ప్రతినిధులు లక్ష్మీరాజం గుప్తా తదితరులున్నారు.

రాజంపేట : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని ప్రకటించిన సీఎం చిత్రపటానికి బస్వన్నపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేపట్టారు. రాష్ట్ర కార్యదర్శి భానాల మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట సంతోష్ రెడ్డి తదితరులున్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండల రెడ్డిసంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. రెడ్డిసంఘం మండలాధ్యక్షుడు కాంతిరెడ్డి, కాంగ్రెస మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, తాండూర్ సోసైటీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు రాంచందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వాసురెడ్డి, నరేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, గోపాల్‌రెడ్డి, జగన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్ : మేరు కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా బాన్సువాడ రూరల్ పరిధిలోని అంబేడ్కర్ కూడలిలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీసీఎం మల్లుభట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



మహమ్మద్ నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇష్టపడి చదవాలి..

కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించవచ్చని వక్తలు అన్నారు. జిల్లావ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. పరీక్షలంటే భయపడొద్దని, శ్రద్ధతో రాయాలని పేర్కొన్నారు. – నిజాంసాగర్/రాజంపేట/ఎల్లారెడ్డి/ఎల్లారెడ్డిరూరల్



గాలిపూర్ ఉన్నత పాఠశాలలో..



రాజంపేట బాలికల ఉన్నత పాఠశాలలో..



అడివిలింగాల జడ్పీ పాఠశాలలో..



ఎల్లారెడ్డిలో..



ప్యాడ్లను అందజేస్తున్న కార్యదర్శి అశోక్



రామారెడ్డి బాలికల పాఠశాలలో..

ఓబీసీలు ఏకం కావాలి



మాచారెడ్డి : ఓబీసీలు ఏకమై రాజకీయంగా ఎదగాలని బీజేపీ అనుబంధ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. గురువారం పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మాచారెడ్డి, పాల్వంచ మండలాల ఓబీసీ సామాజిక సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తోట బాల్‌రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహచారి తదితరులున్నారు.

యువకులకు సన్మానం

భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. గ్రామానికి చెందిన నాగర్తి రాజశేఖరరెడ్డి జూనియర్ అకౌంట్స్ అధికారిగా ఏలేటి సుమన్‌రెడ్డి గ్రూప్–4 అధికారిగా ఉద్యోగం సాధించారు. వీరిని గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శాలువతో మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, ఎంపీటీసీల మండల కన్వీనర్ ద్యావర సాయిరెడ్డి, విండో చైర్మన్ ఎన్గు వెంకట్‌రెడ్డి, విండో మాజీ చైర్మన్ వంగేటి చిన్న నర్సరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

వరికి తెల్లకంకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నిజాంసాగర్(జుక్కల్) : వరి పంట పొట్టదశకు చేరుకున్న సమయంలో తెల్లకంకి రాకుండా పురుగు మందును పిచికారి చేయాలని ఒడ్డేపల్లి క్లస్టర్ ఎఈవో రేణుక రైతులకు సూచించారు. గురువారం మండలంలోని ఒడ్డేపల్లి, మల్లూర్ గ్రామాల్లో సాగు చేస్తున్న వరి పంటలను ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించారు.

విద్యార్థులకు రక్తనమూనా పరీక్షలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డిలో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. రోటరీ క్లబ్ ప్రతినిధి సత్యం, క్లబ్ కోశారి సుధాకర్, క్లబ్ ప్రతినిధులు లక్ష్మిపతి, వెంకట రమణ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిలో ఫిజియోథెరపీ క్యాంప్

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి భవిత కార్యాలయంలో గురువారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. అంగవైకల్యం ఉన్న చిన్నారులకు ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ అరుణ్ వైద్య పరీక్షలు నిర్వహించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని తిమ్మారెడ్డికట్టకింది తాండాలో సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా గురువారం ప్రారంభించారు. రూ. 5 లక్షలతో పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్న లక్ష్మణ్ తదితరులున్నారు.

స్మార్ట్ సిటీలా అభివృద్ధి చెందాలి

బాన్సువాడ రూరల్ : అభివృద్ధి కొన్ని నగరాలకే పరిమితం అయిపోతుందని, ప్రతి సిటీ స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోగమిస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమైన మచ్చేందర్ గుర్రపు అన్నారు. గురువారం సైకిల్‌యాత్రగా కొయ్యగుట్ట చేరుకున్న ఆయన అక్కడ అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి మాట్లాడారు.

విద్యార్థులకు నీళ్ల బాటిళ్ల పంపిణీ

మద్నూర్(జుక్కల్) : మండలంలోని దన్నూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం పూర్వ విద్యార్థులు, భారతీయ జనతా పార్టీ యువజన విభాగం సభ్యులు విద్యార్థులు తాగు నీటి బాటిళ్లను అందజేశారు. హెచ్ఎం ప్రకాష్, పూర్వ విద్యార్థులు సూర్యకాంత్, హరికృష్ణ, సతీష్, ప్రవీణ్, తుకారం, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్‌ఖాన్ తదితరులున్నారు.

నీటి ఎద్దడి తీరుస్తాం

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటిఎద్దడి తీర్చడానికి బోరు బావులు వేయిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని అంజని గ్రామంలో నూతన బోరు బావిని వేయించారు. రూ. లక్ష 50 వేలు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాందేవ్ పటేల్, సాయగౌడ్, అంజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఊరేగింపు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో గురువారం రాత్రి రజక సంఘం ఆధ్వర్యంలో మడేల్లయ్యకు నిర్వహించిన బోనాల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రజక ఐక్యవేదిక ప్రతినిధులు పున్నం రాజయ్య, దుబ్బాక ఆశన్న, కొత్తింటి నర్సింలు తదితరులున్నారు.